www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
19 అక్టోబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



2

## యాదవ సోదరులకు అండగా ఉంటా
ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



## మహిళా పోలీసులు మా ఆడ పడుచులు
- అంబర్‌పేట పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు
- రాచకొండ సీపీ దేవేంద్ర సింగ్‌చౌహాన్

5



## పటాన్ చెరు పట్టణంలో పర్యటించిన కాట
- ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేత
- కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

4



## ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి సెంట్రింగ్ యూనియన్ నాయకుల మద్దతు

4




# ఇబ్రహీంపట్నంపై కామ్రేడ్ల గురి

## 'స్వయంగా బరిలోకి తమ్మినేని వీరభద్రం'

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** తెలంగాణలో ఎన్నికల నగారా మోగడంతో పార్టీల మధ్య పొత్తులు, ఎత్తులు, చర్చలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్‌వామపక్షాల మధ్య పొత్తు అంశం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ తరుణంలో కాంగ్రెస్ తమ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. కానీ.. కాంగ్రెస్ బలమైన శక్తిగా ఉన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభ్యర్థిని ప్రకటించలేదు. అందుకు సీపీఎం ఈ స్థానంపై గట్టిగా పట్టుబడుతుండటమే కారణమా... ఈ సీటును కాంగ్రెస్ వదులుకుంటుందా? సీపీఎం 2004 సీన్ రిపీట్ చేయగలదా?

తెలంగాణలో ఎన్నికల నగారా మోగింది. బీఆర్ఎస్ ఆల్రెడీ ఎన్నికల ప్రచారం మొదలు పెట్టింది. అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు తొలి విడత ప్రచారాన్నీ పూర్తిచేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మిగతా పార్టీలు మాత్రం పొత్తులు, ఎత్తులు, చర్చల్లోనూ ఇంకా తలమునకలై ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీతో పొత్తుకోసం వామపక్షాలతో పాటు కోదండరామ్ పార్టీ చర్చలు కొనసాగిస్తున్నాయి. కాంగ్రెస్ తన తొలి

..మిగతా |2| లో



## మూడో రోజు కొనసాగిన నీలం మధు పాదయాత్ర
- కానుకుంట, అన్నారంలో పర్యటించిన యువనేత
- ఘన స్వాగతం పలికిన ప్రజలు

3



## ప్రజల గుండెల్లో కేసీఆర్
- సకలజనులకూ సంక్షేమఫలాలు
- చటాన్ పల్లి ఎన్నికల ప్రచారంలో షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

- **సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం వెయ్యేనుగుల బలాన్ని ఇస్తుంది.**
- **కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్**

**మేడిపల్లి,విశాలభారతి:** నాయకులంతా ఐక్యంగా ఉండి ఈ అవినీతి బిఆర్ఎస్ పాలనకు రానున్న ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడగొట్టి చరమగీతం పాడాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి లు బుధవారం టి పి సి సి రాష్ట్ర అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్

..మిగతా |2| లో

vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక
GREATER HYDERABAD
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
02
గురువారం, 19 అక్టోబర్ 2023
హైదరాబాద్

# 'ఇబ్రహీంపట్నంపై కామ్రేడ్ల గురి'

**'స్వయంగా బరిలోకి తమ్మినేని వీరభద్రం'**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** తెలంగాణలో ఎన్నికల నగారా మోగడంతో పార్టీల మధ్య పొత్తులు, ఎత్తులు, చర్చలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్‌వామపక్షాల మధ్య పొత్తు అంశం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ తరుణంలో కాంగ్రెస్ తమ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. కానీ.. కాంగ్రెస్ బలమైన శక్తిగా ఉన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభ్యర్థిని ప్రకటించలేదు. అందుకు సీపీఎం ఈ స్థానంపై గట్టిగా పట్టుబడుతుండటమే కారణమా... ఈ సీటును కాంగ్రెస్ వదులుకుంటుందా? సీపీఎం 2004 సీన్ రిపీట్ చేయగలదా?

తెలంగాణలో ఎన్నికల నగారా మోగింది. బీఆర్ఎస్ ఆల్రెడీ ఎన్నికల ప్రచారం మొదలు పెట్టింది. అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు తొలి విడత ప్రచారాన్నీ పూర్తిచేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మిగతా పార్టీలు మాత్రం పొత్తులు, ఎత్తులు, చర్చల్లోనూ ఇంకా తలమునకలై ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీతో పొత్తుకోసం వామపక్షాలతో పాటు కోదండరామ్ పార్టీ చర్చలు కొనసాగిస్తున్నాయి. కాంగ్రెస్ తన తొలి జాబితాలో ప్రకటించని స్థానాల్లో కొన్ని తమకు కేటాయించాలని అవి కోరుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా చాలా నియోజకవర్గాల్లో కామ్రేడ్లకు బలమైన ఓటింగ్ పర్సంటేజీ ఉంది. కామ్రేడ్లు కోరుతున్న సీట్లను వదులుకుంటే మిగతా స్థానాల్లో లెఫ్ట్ ఓటింగ్ కాంగ్రెస్‌కు కలిసి వచ్చే అవకాశం ఉంది.

**'సీపీఎం కోసమేనా?'**

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తొలి జాబితాలో ఇబ్రహీంపట్నం లేదు. అందుకు కారణం సీపీఎం ఈ సీటును కోరడమే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మొదట భద్రాచలం, మిర్యాలగూడ టికెట్లను సీపీఎం అగ్రనేతలు కోరినట్లు తెలుస్తోంది. అయితే భద్రాచలం నియోజకవర్గానికి కాంగ్రెస్ తమ అభ్యర్థిని ప్రకటించడంతో ఇబ్రహీంపట్నం టికెట్‌ను కామ్రేడ్లు కోరుతున్నట్లు వినికిడి. అయితే ఈ నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉన్న కాంగ్రెస్, సిట్టింగ్ ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి ధీటైన నాయకుడిగా పేరున్న మల్‌రెడ్డి రంగారెడ్డిని కాదని సీపీఎంకు ఈ సీటును వదిలేస్తారా అన్న చర్చ సాగుతోంది. సీపీఎం, సీపీఐకి చెరో రెండుస్థానాలు ఇచ్చేందుకు కాంగ్రెస్ సమ్మతించింది. అయితే ఆ రెండు స్థానాలు ఏవనేది ఇప్పుడు కీలకంగా మారింది. సీపీఎం తొలి నుంచి ప్రధానంగా భద్రాచలం, మిర్యాలగూడపైనే ఫోకస్ పెట్టింది. అయితే కాంగ్రెస్ పార్టీ భద్రాచలంలో అభ్యర్థిని ప్రకటించింది. దీంతో సిపిఎంకు మరో బలమైన స్థానంగా పేరున్న ఇబ్రహీంపట్నం స్థానాన్ని అడుగుతున్నట్లు సమాచారం. ఈ తరుణంలోనే ఇరు పార్టీల మధ్య చర్చలు సాగుతున్నాయి. సిపిఎం శ్రేణులు సైతం ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. దాదాపు ఇబ్రహీంపట్నం సీటును సీపీఎంకే ఇచ్చేందుకు కాంగ్రెస్ సైతం అంగీకరించనట్లు తెలుస్తోంది.

**'మూడు దఫాలు విజయఢంకా'**

2004లో టీడీపీని ఓడించేందుకు కాంగ్రెస్‌తో కామ్రేడ్లు జత కలిసి పనిచేశారు. ఆ ఎన్నికల్లో సీట్ల పంపకాలను సైతం ఇరుపార్టీలు అంగీకరించాయి. 1989, 1994 ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కామ్రేడ్లు విజయఢంకా మోగించారు. 2004 పొత్తులో భాగంగా కామ్రేడ్లకు బలమైన కేంద్రంగా ఉన్న ఇబ్రహీంపట్నం స్థానాన్ని కాంగ్రెస్ వదులుకొని సీపీఎంకు అప్పగించింది. ఆ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థి మస్కు నర్సింహ్మా ఘన విజయం సాధించారు. రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి వైఎస్ ముఖ్యమంత్రి అయ్యారు. ఇదే సీన్ 2023లోనూ రిపీట్ కానుందా..? అనే చర్చ ఇప్పుడు స్థానికంగా జరుగుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం, పాలేరులో ఏదో ఒక స్థానాన్ని ఇస్తే... సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బరిలోకి దింపేందుకు ఆ పార్టీ వ్యూహరచన చేసిందట. కాగా... పాలేరులో తుమ్మల నాగేశ్వరరావు పోటీగా ఉండటంతో ఆ స్థానాన్ని ఇచ్చేందుకు సాహసించడంలేదు. దీంతో సీపీఎం నజర్ మొత్తం ఇబ్రహీంపట్నం వైపు మళ్లినట్టు చెబుతున్నారు. ఒకవేళ ఇబ్రహీంపట్నం స్థానాన్ని సీపీఎంకు కేటాయిస్తే బలమైన నాయకుడు అవసరం. కాబట్టి... ఏకంగా తమ్మినేని వీరభద్రమే స్వయంగా పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారట.

**'బరిలో సీపీఎం అగ్రనేత'**

ఇబ్రహీంపట్నం బరిలో వీరభద్రాన్ని నిలిపితే గెలుపు ఖాయమన్న ధీమాలో ఉన్నారు ఆ పార్టీ నేతలు. గతంలో సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక చైతన్య యాత్రలో భాగంగా ఇబ్రహీంపట్నం ప్రాంతంలో వీరభద్రం కలియతిరిగారు. పాదయాత్రకు తమ్మినేని వీరభద్రం నాయకత్వం వహించి అందరితో మమేకమయ్యారు. దీంతో ఇబ్రహీంపట్నంపై మంచి అవగాహన ఉందని చెప్పొచ్చు. మరోవైపు ఇబ్రహీంపట్నంలో తమ్మినేని పోటీ చేస్తే... రంగారెడ్డి జిల్లా మొత్తం ఆ పార్టీ ఎఫెక్ట్ ఉండవచ్చు అనే చ్ఛ సాగుతోంది. పొత్తులో భాగంగా కామ్రేడ్లకు ఇబ్రహీంపట్నం స్థానాన్ని ఇస్తే... ఆ పార్టీకి కాంగ్రెస్ క్యాడర్ మద్దతు ఇస్తుందా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. గత ఎన్నికల్లో మహాకూటమిలో భాగంగా ఇబ్రహీంపట్నం టీడీపీకి కేటాయించారు. అది జీర్ణించుకోని మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయాన్ని ధిక్కరించి... బీఎస్పీ తరపున పోటీ చేశారు. ఈ క్రమంలో ఇప్పుడు సీపీఎంకు సీటు కేటాయిస్తే... వారు కలిసి వచ్చే అవకాశాలు తక్కువే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మొత్తానికి కాంగ్రెస్ పార్టీతో వామపక్షాల పొత్తు అంశంతో ఇబ్రహీంపట్నంలో రాజకీయం రసకందాయంలో పడింది. కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న మల్ రెడ్డి రంగారెడ్డి తొలి జాబితాలో పేరు లేకపోవడంతో ఒకింత విస్మయానికి గురయ్యారు. అయితే పొత్తులో భాగంగా సీపీఎం నేతలు ఇబ్రహీంపట్నం సీటుపై పట్టుబడుతుండటం రంగారెడ్డికి కంటిమీద కునుక లేకుండా చేస్తోందట.



# యాదవ సోదరులకు అండగా ఉంటా

**ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**

**ఎల్బీనగర్, విశాల భారతి:** యాదవ సోదరులకు కష్ట సుఖాల్లో అండగా ఉంటానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ లోని యాదవ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సంఘం సభ్యులు కోరినట్లు సంఘం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాడి పరిశ్రమల్లో భాగంగా అర్హులందరికీ పశువులు అందేలా చూస్తామని, పశువుల కోసం వెటర్నరీ హాస్పిటల్ కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతీ సంక్షేమ పథకం అందరికీ అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. యాదవ సంఘం సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, మీరు కూడా ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా దీవించి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం ,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్ , కుంట్లూరు వెంకటేశ్ గౌడ్ , సుర్వి రాజు గౌడ్, యాదవ సంఘం ప్రతినిధులు సతీశ్‌యాదవ్, కిరణ్ యాదవ్, కిషన్ యాదవ్, వెంకటేశ్ , భాస్కర్ యాదవ్ , యాదవ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

- సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం వెయ్యేనుగుల బలాన్ని ఇస్తుంది.
- కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడిపల్లి,విశాలభారతి:** నాయకులంతా ఐక్యంగా ఉండి ఈ అవినీతి బిఆర్ఎస్ పాలనకు రానున్న ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడగొట్టి చరమగీతం పాడాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి లు బుధవారం టి పి సి సి రాష్ట్ర అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి , మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి చేరికతో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సాధిస్తుందని రానున్న ఎన్నికల్లో మంత్రి మల్లారెడ్డి అవినీతిని ప్రజల్లో ఎండగడుతూ మేడ్చల్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతూ నాయకులు, కార్యకర్తలు అంతా ఒక్కటై కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి. సమక్షంలో బోడుప్పల్ కాలనీ సంఘాల సమాఖ్య చైర్మన్ రాపోలు రాములు గారు ,జవహర్ నగర్ కార్పోరేటర్ కారింగుల నిహారిక గౌడ్ ,ఘట్కేసర్ మండల రైతు సమన్వయ కమిటీ చైర్మన్ కొంతం బాల్ రెడ్డి , జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ ,గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్ బైరీ ఈశ్వర్ ,బోడుప్పల్ మాజీ ఎంపీటీసీ తోటకూర చందర్ యాదవ్ , బోడుప్పల్ కాలనీ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు చెంచల నర్సింగరావు ,ఎన్ ఎఫ్ సీ నగర్ మాజీ సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్ , బొక్క ప్రభాకర్ రెడ్డి ,కొండాపూర్ మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి ,బోడుప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పొన్నం రవిగౌడ్ ,తోటకూర రవిందర్ యాదవ్,కొత్త గోపాల్ గౌడ్ , రిటైర్ ఏడ్మాస్టర్ సుదీర్ రెడ్డి,ప్రతాప్ సింగారం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చంద్రమౌళి ,అవుషాపూర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ ,అవుషాపూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కందుల కుమార్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి ,కొండాపూర్ బీఆర్ఎస్ నాయకులు ఓంప్రకాష్ రెడ్డి ,రమాకాంత్ . తదితరులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం ఏ, బి బ్లాక్ అధ్యక్షుడు,మండల్ మున్సిపల్ కార్పొరేషన్, మాజీ ప్రజాప్రతినిధులు,వైస్ ఎంపీపీ,ఎంపీటీసీ,సర్పంచులు, వార్డ్ మెంబెర్, కార్పొరేటర్లు,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్,s.c సెల్, బీసీ సెల్, మైనారిటీ సెల్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





విశాలభారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# బీజేపికి కోమటిరెడ్డి ప్రవీణ్ రెడ్డి రాజీనామా



**ఘట్కేసర్,విశాలభారతి:** ఘట్కేసర్ ఎం.పి.పి ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రధాన అనుచరడు కోమటిరెడ్డి ప్రవీణ్ రెడ్డి బిజెపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘట్కేసర్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసి బీ.జే.పి పార్టీలో చేరిన తనకు...పార్టీ విధి విధానాలు,సముచిత ప్రాధాన్యం లేనందున పార్టీకి రాజీనామా చేస్తున్నానని అన్నారు.నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్య వాదములు తెలుపుతూ భవిష్యత్ కార్యాచరణను అతి త్వరలో తెలియపరుస్తాని అన్నారు.

# మలిపెద్ది రాకతో కాంగ్రెస్ గెలుపు ఖాయం

## అల్లం ప్రవీణ్ రెడ్డి



**మేడిపల్లి,విశాలభారతి:** మేడ్చల్ కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న చేరికలపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అల్లం ప్రవీణ్ రెడ్డి పత్రికా సమావేశంలో మాట్లాడుతూ...మలిపెద్ది రాకతో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే మాలిపెద్ది సుధీర్ రెడ్డి, జెడ్.పి చైర్మన్ శరత్ చంద్రా రెడ్డి చేరికలు మేడ్చల్ కాంగ్రెస్ విజయానికి వేయి ఏనుగుల బలం అన్నారు.ఏది ఏమైనా మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరేపా ప్రతి కార్యకర్త నిరంత్రం కృషి చేయాలని అన్నారు.



# మైనంపల్లికి మల్కాజ్ గిరిలో తిరుగులేదు

- **మల్కాజ్ గిరి లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం**
- **మైనంపల్లి వాణి ముమ్మరం ప్రచారం**

**అల్వాల్, విశాలభారతి:** మైనంపల్లికి మల్కాజ్ గిరిలో తిరుగులేదని మైనంపల్లి వాణి అన్నారు. బుధవారం 134 డివిజన్ ఆనందరావు నగర్ , లక్ష్మీనారాయణ కాలనీ, జొన్నబండ లో మైనంప ల్లి వాణి పర్యటించారు. మైనంపల్లి హనుమంత రావుని భారీ మెజారిటీతో గెలిపించాలని నాయ కులను కార్యకర్తలను వెంటపెట్టుకొని కాలనీ వాసులను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని మైనంపల్లి హనుమంతరావు సతిమని వాణి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని మైనాంపల్లి వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, రాజు యాదవ్, సాయిరాంగౌడ్, అశోక్ రెడ్డి, సంతోష్ రెడ్డి, బబిత ర్యకర్తలు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# మూడో రోజు కొనసాగిన నీలం మధు పాదయాత్ర

- **కానుకుంట, అన్నారంలో పర్యటించిన యువనేత**
- **ఘన స్వాగతం పలికిన ప్రజలు**

**పటాన్ చెరువిశాలభారతి :** ఎన్.ఎం.ఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ చేపట్టిన పాదయాత్ర బుధవారం మూడో రోజు కొనసాగింది. గుమ్మడిదల మండలం కానుకుంట అన్నారం గ్రామంలో సాగిన ఈ పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్ర నిర్వహిస్తున్న నీలం మధుకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. గడపగడపకు వెళ్లి తనకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ నీలం మధు ప్రజల మద్దతు కోరుతున్నారు. కానుకుంటగ్రామంలో టీ స్టాల్ వద్ద టీ తాగుతూ ప్రజలతో చిట్ చాట్ నిర్వహిస్తూ గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆత్మగౌరవ నినాదంతో ముందడుగు వేస్తున్న నీలం మధు ఈ ధర్మ



పోరాటంలో వెనకడుగు వేయొద్దని, తామంతా దండు కట్టి నీ వెనకాల నిలబడి గెలిపించుకుంటామని భరోసా ఇస్తున్నారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తనను కన్నబిడ్డల ఆదరిస్తున్న మీ ప్రేమాభిమానాలు మర్చిపోలేనన్నారు. తాను నమ్ముకున్న పార్టీ తనను మోసం చేసిందని, తాను అండగా నిలబడి సహాయం చేసిన ప్రజలు మాత్రం తన వైపు నిలబడడం గర్వంగా ఉందన్నారు. ఒక్కసారి మీ బిడ్డగా ఓటు వేసి గెలిపించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని నీలం మధు విజ్ఞప్తి చేశారు.

# ప్రజల గుండెల్లో కేసీఆర్



- **సకలజనులకూ సంక్షేమఫలాలు**
- **చటాన్ పల్లి ఎన్నికల ప్రచారంలో షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.**

**షాద్ నగర్,విశాలభారతి:** మానవీయ కోణంలో పథకాలను రూపొందించి సకల జనులకూ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నాడు. బుధవారం షాద్ నగర్ పట్టణంలోని చటాన్ పల్లి పరిధిలో గల మూడో వార్డులో పట్టణ అధ్యక్షుడు ఎం.ఎస్ నటరాజన్ నేతృత్వంలో స్థానిక కౌన్సిలర్ ఆలోనిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ఆర్భాటంగా కొనసాగించారు.

మొదట దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడినుండి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు ప్రభుత్వ పథకాల లబ్ధిపొందని కుటుంబమేదీ లేదని ఘంటాపథంగా చెప్పవచ్చని,

ఏ ఇంటికి వెళ్లిన ఆ ఇంటివారే ముందే ప్రభుత్వం ద్వారా తమకు ఫలనా సంక్షేమం అందుతుందని సంతోషంగా చెబుతుండడం ఆనందం కలిగిస్తుందన్నారు.గత పాలకుల పాలనలో తెలంగాణ రాష్ట్రం అణచివేతకు గురై అభివృద్ధిలో పూర్తిగా కుంగిపోయిందని ఆ సమయంలో ఉద్యమ బాహుటా ఎగరవేసిన కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించాడన్నారు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ 9ఏళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్ర భూమి పల్లెలు పట్టణాలు దిన దినాభివృద్ధి చెందుతూ వచ్చాయన్నారు. నీటి కోసం, కూటికోసం, ఆదాయం కోసం అర్రులు చాచిన తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పాలనలో సంతోషంగా ఉన్నారన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు రాని ఇల్లంటూ తెలంగాణలో లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. షాద్ నగర్ పట్టణం 10 ఏళ్లకు ముందు ఎలా ఉందో ఇప్పుడు ఎలా ఉందో మీరే చూడండని అన్ని రంగాల్లో షాద్నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతూ వస్తుందన్నరు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగుల పింఛన్లు, రైతుబంధు, రైతు బీమా, గృహలక్ష్మి, దళిత బంధు, బిసి బంధు వంటి పథకాలు తెలంగాణ ప్రజల్లో ఎంతో మార్పు తెచ్చయన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, మండల ప్రజా ప్రతినిధులు ఆయా విభాగాల కార్యకర్తలు, మహిళ విభాగ నాయకురాలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ లో చేరికలు.**

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లేడు చౌదరి గూడ మండలం ఎదిర గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.






# పటాన్ చెరు పట్టణంలో పర్యటించిన కాట

- ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేత
- కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**పటాన్ చెరువిశాలభారతి :** కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ బుధవారం పటాన్ చెరు పట్టణంలో పర్యటించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి పట్టణ ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిశారు. పటాన్ చెరు పట్టణంలోని మహంకాళి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పటాన్ చెరు పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే నరసింహారెడ్డి తనయుడు మనోహర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ జైపాల్ ముదిరాజ్, మాజీ ఎంపీపీ మగ్దుమ్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ బల్వంత్ రెడ్డి, చిన్న తరహా పారిశ్రామిక అధ్యక్షుడు నర్సింగ్ రావును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

మనోహర్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ ఆరోగ్యానికి హామీ కార్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్స్ సుధాకర్ గౌడ్, వడ్డె క్రిష్ణ, టౌన్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, ఎంపీటీసీలు నరేందర్ రెడ్డి, గోపాల్, సర్పంచ్ పెంటయ్య, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, స్టేట్ ఎస్ సి సెల్ కన్వీనర్ నరసింహ, సంగారెడ్డి జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, శ్రీహరి, రాజి రెడ్డి, అశోక్, శ్రీనివాస్, రాజశేఖర్, యువరాజ్, కుంచాల కిషన్, ధీరజ్ రెడ్డి, డాక్టర్ ఆదిత్య రెడ్డి, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# దామరచర్ల వాసి కల్లుగీత కార్మికుడి కుమారుడికి ఓయూ డాక్టరేట్

**సికింద్రాబాద్,విశాలభారతి:** దామరచర్ల మండలం, తాళ్లవీరప్ప గూడెం గ్రామానికి చెందిన సతీష్ రాయికిందికి ఉస్మానియా యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగంలో డాక్టరేటును యూనివర్సిటీ పరీక్షలు విభాగం ప్రకటించింది. ప్రొ. బి. నారాయణ పర్యవేక్షణలో "తెలంగాణ రాష్ట్రంలో ఎంచుకున్నటువంటి జిల్లాలలో(నిజామాబాద్ & వరంగల్)వరి పంట యొక్క ఉత్పత్తి వ్యాకోచత్వం మరియు తరహా అనుసరించి ప్రతిఫలాలు" అనే అంశంపై పరిశోధన పూర్తిచేసి సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ పరీక్షలు విభాగం అధికారులు ఆయనకు పిహెచ్డి పట్టాను ప్రధానం చేసినట్లు ప్రకటనలో చెప్పారు. సతీష్ జాతీయ & అంతర్జాతీయ స్థాయిలలో వివిధ పరిశోధన పత్రాలను సమర్పించారు. అంతేకాకుండా పీజీ సమయంలో మూడు బంగారు పథకాలను కూడా కాకతీయ యూనివర్సిటీ నుంచి అందుకున్నారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం తాళ్లవీరప్ప గూడెం గ్రామానికి చెందిన సతీష్ రాయికింది తల్లిదండ్రులు రాయికింది హుస్సేన్ & సైదమ్మలు. తండ్రి కల్లుగీత వృత్తి చేస్తూ, ఉన్న



టువంటి కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేస్తున్నారు. సతీష్ రాయికింది డాక్టరేట్ సాధించడంతో ఆయనను కుటుంబ సభ్యులు, అధ్యాపకులు, స్నేహితులు మరియు పరిశోధక విద్యార్థులు అభినందించారు. ప్రస్తుతం డాక్టర్ సతీష్ రాయికింది ప్రతిష్టాత్మక నిజాం కళాశాలలోని అర్థశాస్త్ర విభాగంలో పార్ట్ టైం అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్నారు.




# ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని అభివృద్ధి పనులు

**ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి సెంట్రింగ్ యూనియన్ నాయకుల మద్దతు**

**పటాన్ చెరు,విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికి ఏకగ్రీవాల మద్దతు పరంపర కొనసాగుతూనే ఉంది. అమీన్ పూర్ మండల పరిధిలోని సెంట్రింగ్ యూనియన్ నాయకులు, సభ్యులు రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేకు ఏకగ్రీవ మద్దతు పలికారు. పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులు నాగేంద్ర ఆధ్వర్యంలో సుమారు 300 మంది సెంట్రింగ్ యూనియన్ సభ్యులు బిజెపి, కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణను 10 సంవత్సరాల కాలంలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా అసంఘటిత రంగ కార్మిక రంగానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఎన్నికల అనంతరం సెంట్రింగ్ కార్మికులకు ఆత్మగౌరభవనం నిర్మించడంతోపాటు అన్ని సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బాల్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్స్ సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# సీఆర్పీఎఫ్ మహిళా మోటార్ సైకిల్ యాత్రకు గీతం ఆతిథ్యం

**స్వాగతించిన అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఐజీ అనిల్ మింజ్, కమాండెంట్ ఉత్పల్ మోని**

**పటాన్చెరువిశాలభారతి:** యశస్విని ఆల్ ఉమెన్ మోటార్ సైకిల్ ఎక్స్ పెడిషన్2033 పేరిట సీఆర్పీఎఫ్ మహిళా అధికారులు నిర్వహిస్తున్న మోటార్ సైకిల్ ర్యాలీని బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో సాదరంగా స్వాగతించి, ఆతిథ్యం ఇచ్చారు. సంగారెడ్డి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.చంద్రశేఖర్ ఐఏఎస్, సీఆర్పీఎఫ్ డిఐజి అనిల్ మింగ్, కమాండెంట్ ఉత్పల్ మోని, అసిస్టెంట్ కమాండెంట్ కిషోర్, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జిల్లా సంక్షేమ అధికారిణి సీహెచ్.సంధ్యారాణి, సాధన స్వచ్ఛంద సంస్థకు చెందిన పి.మధుసూదన్ రెడ్డి తదితరులు మహిళా బైక్ రైడర్లను శాలువ, పురుగుచ్ఛాలతో స్వాగతించారు. సీఆర్పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్ సుమ నేతృత్వంలోని 60 మంది సభ్యుల బృందం (అందులో తెలుగు రాష్ట్రాల వారు 25 మంది) కన్యాకుమారి నుంచి ఈ యాత్ర ఆరంభించి గుజరాతి లోని ఏక్తా నగర్ కు చేరుకోవాలని సంకల్పించారు. మార్గం మధ్యలో కొంత సమయం గీతంలో అగి యువతతో జాతీయ సమగ్రత, సమైక్యతలను ప్రేరేపించారు. బేటీ బరావో, బేటీ పడావో, నారీ శక్తి సందేశాలను వ్యాప్తిచేసి లక్ష్యంతో వారు ఈ యాత్రను చేపట్టారు. ఈ బృంద సభ్యులు దేశంలోని వివిధ ప్రాంతాలను సందర్శిస్తారు. ఈ యాత్ర ఏకకాలంలో శ్రీనగర్, షిల్లాంగ్, కన్యాకుమారి నుంచి అక్టోబర్ 5న ప్రారంభమైంది. ఈ నెలాఖరు నాటికి మూడు బృందాలు 75 మోటారు సైకిళ్లపై 15 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల గుండా, దాదాపు పది వేల కిలోమీటర్లు సయనించి, గుజరాత్ లోని ఏక్తానగర్ చేరుకుంటాయి. తన కలలను సాకారం చేసినందుకు వారి కుటుంబాలకు సీఆర్పీఎఫ్ మహిళా అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎలాంటి వివక్ష లేదా లింగ పక్షపాతం లేకుండా తను ఆకాంక్షలను సాధించడానికి, బాలికలందరికీ సమాన మద్దతు, అవకాశాల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వారు నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా గీతం, ఎంఎస్ఆర్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, స్వాగత న్నిత్యాలను అధికారులు అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ యాత్రకు ఆతిథ్యం ఇవ్వడం ద్వారా లింగ భేదం లేకుండా అందరి ఆకాంక్షలను ప్రోత్సహించే మద్దతు ఇచ్చే సమ్మిళిత వాతావరణాన్ని పెంపొందించడానికి గీతం కట్టుబడి ఉందని స్పష్టీకరించారు.

# కాంగ్రెస్ గూటికి గులాబీ నేత ?

- నరేందర్ రెడ్డిని కలిసిన హస్తం నేత కాట
- కాంగ్రెస్ పార్టీలో రావాలని ఆహ్వానం

**పటాన్ చెరువిశాలభారతి :** గుమ్మడిదల మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి కారును వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతారేమో.. కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్ గౌడ్ బుధవారం గుమ్మడిదలలోని నరేందర్ రెడ్డి ఇంటికి వెళ్లారు. మర్యాదపూర్వకంగా కలిసి ఆయనతో చర్చించారు. కాంగ్రెస్ పార్టీలో చేరాలని కాట శ్రీనివాస్ గౌడ్ ఆహ్వానించారు. ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటానని



నరేందర్ రెడ్డి చెప్పినట్టు తెలుస్తోంది. టిపిసిసి కార్యవర్గ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రెసిడెంట్స్ నర్సింగ్ రావు, క్రిష్ణ, ఎంపీపీ రవీందర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు వీరారెడ్డి, ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, బొల్లారం మున్సిపాలిటీ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా ఐఎన్ టియుసీ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి, వాసుదేవ రెడ్డి, మల్లారెడ్డి శంకర్ యాదవ్, యాదగిరి, మహిపాల్ రెడ్డి, కిరణ్ రెడ్డి, మల్లేష్, నర్సింహారెడ్డి, బాలరాజ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ ను కలిసిన నందికంటి

**అల్వాల్,విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ముఖ్యమంత్రి కెసిఆర్ ను బుధవారం ప్రగతి భవన్ లో ఎంబిసి కార్పోరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ మర్యాద పూర్వకంగా కల్సి పుష్పగుచ్చం అందజేశారు.ఈ మధ్యకాలంలోనే నందికంటి శ్రీధర్ కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ చేరారు.

# విశ్వకర్మల ఆకలి చావులు ఆత్మహత్యల నిరోధించాలి

- 5వ తేదీన జరిగే మహాసభను ఐక్య సంఘంగా ఏర్పడి విజయవంతం చేయాలి.
- బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి.



**ముషీరాబాద్,విశాల భారతి:** సర్వ మానవాళి అవసరాలకు అడుగడుగున సహాయపడుతూ సర్వహితాన్ని ఆకాంక్షించే విశ్వబ్రాహ్మణులు దయనీయ పరిస్థితి ఎదుర్కొంటున్నారని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తికి దూరమై ఆకలి చావులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాటిని నిరోధించవలసిన అవసరం ప్రభుత్వం పైన ఉందన్నారు. బుధవారం దోమలగూడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 25 లక్షల జనాభా కలిగిన విశ్వబ్రాహ్మణులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎంత వెనుకబడి పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.చేతివృత్తులు చేసుకోనే ఈ కులాలను గుర్తించాలని ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞాపనలు చేసుకున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తెలంగాణ విశ్వబ్రాహ్మణ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ కు 1000 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసి పాలక మండలిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా స్వర్ణకార సాంప్రదాయ చేతి వృత్తిదారులకు 5000 పెన్షన్ ఇవ్వాలని, కార్మిక ప్రమాద బీమా కింద విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ చేతివృత్తిదారులకు ఐదు లక్షలు వర్తింపజేయాలని కోరారు. రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలు డిమాండ్ల సాధన కోసం నవంబర్ 5 న సరూర్నగర్ స్టేడియంలో నిర్వహించే విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహా సభను అన్ని సంఘాలు ఐక్య సంఘంగా ఏర్పాటై సభను విజయవంతం చేసి గట్టి మెసేజ్ ను ప్రభుత్వానికి వివిధ రాజకీయ పార్టీలకు పంపాలన్నారు. అందుకు ఐక్యంగా ముందుకు నడవాలని సూచించారు.



ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి బుధవారం బీ-ఫామ్ అందజేస్తున్న సీఎం కేసీఆర్. చిత్రంలో కుంట్లూర్ వెంకటేశ్‌గౌడ్, యెగ్గె మల్లేశం, వేమిరెడ్డి నర్సింహ్మారెడ్డి





# మహిళా పోలీసులు మా ఆడ పడుచులు

- అంబర్‌పేట పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు
- రాచకొండ సీపీ దేవేంద్ర సింగ్‌చౌహాన్



**విశాల భారతి, హైదరాబాద్:** తెలంగాణలో దసరా మరియు బతుకమ్మ వేడుకలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని రాచకొండ సీపీ డీఎస్‌చౌహాన్ అన్నారు. బుధవారం అంబర్‌పేటలోని సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా పోలీసుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలకు హాజరైన రాచకొండ సీపీ చౌహన్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో దసరా, బతుకమ్మ వేడుకలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని, ముఖ్యంగా తెలంగాణలో బతుకమ్మ పండుగను ప్రతి మహిళ ఎంతో ఘనంగా ఇష్టంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. నిరంతరం వర్క్ తో బిజీగా ఉండే మహిళా పోలీసులకు తాము ఎంతో ఇష్టంగా జరుపుకునే పండుగను సంతోషంగా నిర్వహించుకోవడానికి అంబర్పేటలో ఏర్పాట్లు చేశామని కమిషనర్ తెలిపారు. మహిళా పోలీసులకు చక్కటి పని వాతావరణాన్ని కల్పించడం మాత్రమే కాక వారి సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యతనిస్తున్నామని కమిషనర్ తెలిపారు. మహిళా పోలీసులు తమ సంప్రదాయాలను పండుగలను అహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకునేలా తమ వంతు సహకారం అందిస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. రాచకొండ పరిధి లో ప్రతి సంవత్సరం ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుగుతాయని, ప్రజలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, పండుగ నిర్వహణకు ఎటువంటి అవాంతరాలు కలవకుండా అవసరమైన అన్ని రకాల భద్రత చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలు అందించడానికి మరియు నేర నియంత్రణలో అమ్మవారు రాచకొండ పోలీసులకు శక్తి ఇవ్వాలని కోరుకొంటున్నానని కమిషనర్ ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ వేడుకలలో డీసీపీలు శ్రీబాల, ఇందిరా, మురలీధర్, అడిషనల్ డీసీపీలు శ్రీనివాస్ రెడ్డి, శ్యాంసుందర్, వెంకట్ రెడ్డి, అనొక్ జైన్, ఏసీపీలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్‌భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# 'పండగ వేళ... కార్మికులకు అండగా...'

**తుర్కయంజాల్, విశాలభారతి:** దసరా పండగను పురస్కరించుకొని మున్సిపల్ సిబ్బందికి తుర్కయంజాల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్‌కుమార్ తన సొంత ఖర్చులతో దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీలత అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో మున్సిపల్ సిబ్బంది పాత్ర కీలకమన్నారు. పారిశుధ్య కార్మికులు చేస్తున్న కృషి వల్లే కాలనీలు క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంటున్నాయన్నారు. వారు చేస్తున్న సేవలకు కొంచెం సహాయం చేయాలన్న ఉద్దేశంతో దుస్తులు పంపిణీ చేసినట్టు తెలిపారు. అలాగే ప్రజలు అత్యంత పవిత్రంగా జరుపుకొనే దేవీ నవరాత్రులు, దసరా పండుగను పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టడం అదృష్టంగా భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ మురళి, వాటర్‌మెన్ బాలయ్య, యాదగిరి, ఎలక్ట్రిషియన్ ముత్యాలు, టోని, మంజుల, జయమ్మ, సత్తమ్మ, పోచయ్య, నరేష్, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లలో బిఆర్ఎస్ చేసింది ఏం లేదు

## రాపోలు రాములు ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ లో చేరికలు

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బోడుప్పల్ ఫెడరేషన్ చెర్మన్ రాపోలు రాములు ఆధ్వర్యంలో దాదాపు 200 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు మాట్లాడుతూ.. 10 సంవత్సరాల నుంచి బిఆర్ఎస్ చేసింది ఏమీ లేదని అవినీతితో అక్రమాలతో టీఆర్ఎస్ నాయకులు చెలరేగిపోతున్నారని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మేడ్చల్ ప్రతినిధి వజ్రేష్ యాదవ్ ను, రేవంత్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెంచాల నర్సింగ్ రావు అధ్యక్షులు, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామచందర్, పంగ రమేష్, భగవాన్,ఆరోగ్యం, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అందెల శ్రీరాములు సమక్షంలో బీజేపీలో చేరికలు

**స్వచ్ఛందంగా పార్టీలో చేరిన రావిర్యాల యువకులు**



**మహేశ్వరం, విశాల భారతి:** బీఆర్ఎస్ పార్టీలో సీఎం కేసీఆర్, మహేశ్వరంలో మంత్రి సబితమ్మ కుటుంబ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని జోస్యం చెప్పారు మహేశ్వరం నియోజక వర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్. కుల సంఘాల ప్రతినిధులకు స్థలాల ఆశచూపి గతంలో కండువాలు కప్పిన మంత్రి సబితమ్మ.. ఎన్ని ఆశలు పెట్టినా మళ్లీ బీజేపీలో చేరిన యువకులు. ఈరోజు తుక్కుగూడ ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్ ఆధ్వర్యంలో రావిర్యాల 2 వార్డు నుంచి పలువురు యువకులు, వివిధ సంఘాల ప్రతినిధులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు... యువకులకు కాషాయం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్, మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితమ్మ కుటుంబ పాలన సాగిస్తూ... అవినీతి, భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మంత్రి సబితమ్మ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని బీఆర్ఎస్, కాంగ్రెస్ కు డిపాజిట్లు దక్కే అవకాశం లేదని బీజేపీ నేత అందెల శ్రీరాములు అన్నారు. ఇతర పార్టీల నుంచి బీజేపీలో స్వచ్ఛందంగా చేరిన యువకులు కష్టపడి 45రోజులు పనిచేస్తే వచ్చే బీజేపీ ప్రభుత్వంలో ఎన్నో అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబోజి శ్రీకాంత్, జమాల్ పూర్ ప్రశాంత్, అనిల్, శ్రీనివాస్, ఎల్ రాజు. కటికపల్లి చెన్నయ్య, పాలకూర కిషోర్, సుధాకర్ రెడ్డితోపాటు... బీజేపీలో చేరిన రావిర్యాల యాదవ సంఘం అధ్యక్షులు నక్క గోవర్ధన్ యాదవ్, గోనెమోని రవీందర్ ముదిరాజ్, కాంటెకార్ ప్రకాశ్, పాలకుర్ల భాస్కర్ గౌడ్, మల్లేశ్ యాదవ్, జమాల్ పూర్ నవీన్, పిట్టల రమేశ్, ముత్యాల శేఖర్, కేశంగారి రాజు, ముత్యాల మహేశ్, ఉప్పనూతల వంశీ, నెక్కొండ శ్రీనివాస్ సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



# మల్లారెడ్డిపై మల్లిపెద్ది సుధీర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**ఆయన అక్రమాలు బయట పెడతానని హెచ్చరిక**

**శామీర్ పేట్, విశాలభారతి :** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి మంత్రి మల్లారెడ్డి చేస్తున్న భూ అక్రమాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే సీట్లు అమ్ముకోవడంలో మల్లారెడ్డికి మించిన వారే లేరు అని ఆరోపించారు. మల్లారెడ్డి దురాగతాలను ప్రజలు సహించడం లేదన్నారు. మల్లారెడ్డి చేస్తున్న అక్రమాలను బయట పెట్టేందుకే తాను ప్రజల తరపున పోరాటం చేస్తాను అని మలిపెద్ది సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. మల్లారెడ్డి అరాచకాలకు చరమ గీతం పాడెందుకే నేను కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానన్నారు.
మల్లారెడ్డి చేస్తున్న అక్రమాలను ప్రజలకు సుధీర్‌రెడ్డి మీడియా సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు యాదవ్, వేణుగోపాల్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఎన్నికల్లో కేసీఆర్ ఓటమి ఖాయం

- **ఎంతో కష్టపడి కేసీఆర్ సభకు జనాలను తరలించిన్రు..**
- **నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల ఎద్దేవా**

**శామీర్ పేట్, విశాలభారతి :**
వచ్చే శాసన సభ ఎన్నికల్లో కేసీఆర్‌పై వ్యతిరేకతను పసిగట్టే.. ప్రజలను మభ్య పెట్టేందుకే గుండ్ల పోచంపల్లిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారని కాంగ్రెస్ కార్యకర్తలు ఎద్దేవా చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ ఫ్యామిలీ మొత్తం ఓటమి పాలవ్వడం ఖాయమని, ఆ విషయం ప్రజలు గ్రహించక ముందే ఆశీర్వాద సభలలో ఉద్యమ నేపథ్యాలను గుర్తు చేస్తున్నారన్నారు. కేసీఆర్ఎన్ని వేషాలు వేసిన ఈసారి ఓడిపోవడం ఖాయం. అంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సోనియాగాంధీ ప్రకటించిన ఆరు బిల్లులను ఖచ్చితంగా నెరవేరుస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు . బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలను తరలించేందుకు ఎన్నో తిప్పలు పడి శామీర్ పేట్, మూడు చింతలపల్లి, ఉమ్మడి మండలాల నుండి ప్రజలను తీసుకెళ్లేందుకు బస్సులను, డీసీఎంలను, కార్లను, ఏర్పాటు చేశారు. గుండ్లపోచంపల్లిలో కెసిఆర్ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు తీసుకెళ్లేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసి చివరకు సర్పంచులు, ఉప సర్పంచ్,అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కో ఆప్షన్ నెంబర్లు అందరూ కష్టపడి మరి కేసీఆర్ నిర్వహిస్తున్న ప్రజలను భారీ బహిరంగ సభకు తరలించారు.








# కోడ్ ఉల్లంఘించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఓట్ల కోసం క్రైస్తవులను ప్రలోభ పెట్టేందుకు ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించారు. నారాయణఖేడ్ లో చర్చిని నిర్మించి ఇస్తామని స్వయంగా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ కు ముందు రోజు వరకు వివిధ కుల సంఘాల భవనాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోడ్ ప్రారంభమయ్యక కూడా ప్రలోభ పెట్టే కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప దుయ్యబట్టారు. బిజెపితో వివిధ ప్రతిపక్ష పార్టీల నాయకులు, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.

# ఎన్నికల నేపథ్యంలో ముమ్మర తనిఖీలు

- **నల్గొండ ఎస్పీ అపూర్వ రావు**
- **అంతర్ రాష్ట్ర బార్డర్ చెక్ పోస్ట్ తనిఖీ**

**నల్లగొండ, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనల ప్రకారం జిల్లా పోలీస్ యంత్రాంగం ముమ్మర వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా యస్.పి అపూర్వ రావు ఐపిఎస్ తెలిపారు.అడవిదేవులపల్లి టెయిల్ పాండ్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను యస్.పి సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం జిల్లాలో వాహన తనిఖీలు కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై అక్రమ రవాణా, ఉచిత పంపిణీలు లాంటి వాటిపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. ఎవరైనా ఎలక్షన్ నిబంధనలకు విరుద్ధంగా రూ. 50 వేల కంటే ఎక్కువ నగదు ప్రజలు తీసుకెళ్ల వద్దని ఎన్నికల నియమావళి అమల్లోకి ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ జరుగుతుందని, ఎవరూ ఓటర్లను ప్రలోభపెట్టే మద్యం, నగదు మరియు మాదక ద్రవ్యాలు లాంటి అక్రమ రవాణా చేయకూడని అన్నారు. ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చెక్ పోస్ట్ సిబ్బంది వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి,రూరల్ సిఐ సత్యనారాయణ యస్.ఐ హరిబాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# గెలిపించండి మరింత అభివృద్ధి చేసి చూపిస్తా

**డీకంపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం**

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన గెలుపు వచ్చే రోజుల్లో అభివృద్ధికి మరోమలుపు అని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి అన్నారు. నమస్తే నవనాథ పురం కార్యక్రమంలో భాగంగా బుధవారం డీకంపల్లి గ్రామంలో "ప్రజాశీర్వాద యాత్ర" నిర్వహించారు. ఆయన డీకంపల్లిలో పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలతో కలిసి గ్రామంలోకి అడుగు పెట్టిన జీవన్ రెడ్డికి ప్రజలు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు బోనాలతో తమ అభిమాన నేతకు బ్రహ్మ రథం పట్టారు. యువకులు వందలాది మంది బైక్ ర్యాలీ చేసి జీవన్ రెడ్డి కి స్వాగతం పలికి కేరింతలు కొడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా పూలమాలలు, శాలువాలతో గ్రామస్తులు, పలు కుల సంఘాలు, ప్రజా సంఘాల పెద్దలు జీవన్ రెడ్డిని సత్కరించారు. అనంతరం జరిగిన సభలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ తాను చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలిపారు.